
# మళ్ళీ మొదటికి

**ఎమ్.హరా**



"నీతోపాటు జెడ్పీ పంతులమ్మని, గవర్నమెంట్ టీచర్‌ని కూడా చూశారట. ప్రవేటు స్కూల్లో పనిచేస్తున్నా నువ్వే వాళ్ళకి బాగా నచ్చావుట. మనం ఇచ్చే కట్నం కూడా వాళ్ళకి బాగా నచ్చిందనుకో. అది వేరే విషయం."

"చేతిలో బొచ్చెపెట్టి ముద్ద పడేస్తే తినరుట. బఫే వద్దు. అరిటాకు బంతి భోజనం కావాలంటున్నారు."

తల్లిదండ్రుల మాటలు వింటూ అవసరానికి మించి ఆనందపడింది ధీర. అందుకు కారణం లేకపోలేదు.

ఆమెకు ఉద్యోగం లేదని, కట్నం భారీగా ముట్టదని, గతంలో చాలా సంబంధాలు 'సారీ' చెప్పాయి. డీగ్రీ పూర్తి చేశాకా, మూడేళ్ళపాటు అటు పెళ్ళిచూపుల్లో, ఇటు ఉద్యోగ ప్రయత్నాల్లో ఆమె అతిదారుణంగా ఓడిపోయింది. అయినా 'కర్మ' అని తల బాదుకోలేదు.

అతి కష్టంగా బి.ఇడి. పూర్తిచేసి, ప్రవేటు స్కూల్లో టీచర్‌గా చేరింది. మళ్ళీ పెళ్ళిచూపులకి తల వొంచింది.

గట్టిగా తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటి ప్రవేటు ఉద్యోగమని ముగ్గురు వరులు పెదవి విరిచినా, నాలుగో పెళ్ళికొడుకు, ఆమెని చేసుకోవడానికి ముందుకొచ్చాడు.

ఆ ఊరి మునిసిపాలిటీలో అతను క్లర్క్‌గా పని చేస్తున్నాడు. ఆమెది ట్రాన్సఫర్లు లేని

ఉద్యోగం. అదే అతనికి బాగా నచ్చింది. వెంటనే పెళ్ళికి ముహూర్తం పెట్టించాడు.

ఎండాకాలం సెలవురోజులు. స్కూల్స్ తెరిచేలోగా తన పెళ్ళవుతుంది. తోటి టీచర్లకి తన పెళ్ళివార్త చెప్పాలని తెగ ఉబలాటపడింది ధీర.

ఇక ఆలస్యం చేయలేదు. క్షణాల మీద ఇంగ్లీషు మేడం ఇంటికి వెళ్ళింది.

మేడమ్‌ని హాస్పటల్లో ఎడ్మిట్ చేశారని తెలుసుకుని నీరసపడింది. వెళ్ళక తప్పదని కాళ్ళీడ్చుకుంటూ ఆసుపత్రికి వెళ్ళింది.

బెడ్‌మీద గురకలు పెడుతోంది ఇంగ్లీషు మేడం. బెడ్ పక్కన స్టూల్‌మీద కునుకు తీస్తున్నాడు మేడం భర్త.

ధీర వచ్చిన అలికిడికి అతను ఉలిక్కిపడి లేచి అన్నాడు.

"మార్నింగ్ రేడియో వింటూ మేడం బిగ్గరగా ఆంగ్లంలో అరవసాగింది. విషయం అర్థంకాక నేను డిక్షనరీ తిరగేశాను"

బిత్తరపోయిన ధీర కళ్ళు చికిలించింది.

తెలుగు మీడియంలో చదివిన అతను స్టేట్ గవర్నమెంట్‌లో జాబ్ చేస్తున్నాడు. అతనితో తెలుగులో మాట్లాడదు ఇంగ్లీషు మేడం. డిక్షనరీ చూడకుండా అతను భార్యతో మాట్లాడలేదు.

"మా ఆవిడ అరుపులు అర్థంకాక నేను డిక్షనరీతో తంటాలు పడుతున్నాను. మా ఆవిడ ఆంగ్ల రొదకి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని మా ఇరుగూ పొరుగూ హడలిపోయారు. బలవంతంగా మా ఆవిడ నోరు మూసి ఇక్కడికి తీసుకువచ్చారు.

అర్థం పర్థం లేని మా ఆవిడ ఆంగ్ల వాగుడుకి నిజంగానే దడుచుకున్నాడు డాక్టర్. సమయానికి ఆంజనేయస్వామి దండకం గుర్తుకురాక, ఆయన ఉక్రోషంగా రకరకాల టెస్టులూ, పెద్ద మందుల లిస్టు రాశాడు"

నేరక ఇరుక్కున్నానని, తనని తాను నిందించుకుంటూ అతనికి చెవులు అప్పగించింది ధీర.

"తన టీచర్ బుద్ధి పొల్లు పోకుండా మా ఆవిడ డాక్టర్‌కి క్లాసు తీసుకుంది.

హేండ్ రైటింగ్ వెరీ బాడ్. ఎగెయిన్ ఎడ్మిట్ ఇన్ ఎల్.కె.జి.. అంటూ డాక్టర్ ముఖంపైకి ప్రిస్క్రిప్షన్ పేపర్లు విసిరేసింది.

గుండ్రంగా నీట్‌గా నుదుట రాత రాస్తాడు దేవుడు. డాక్టర్ దేవుడు కాదు కాబట్టి వంకరటింకరగా రాస్తాడని మా ఆవిడకి పాఠాలు చెబుతూ, ఆవిడ్ని నిద్రమాత్రలతో జోకొట్టాడు డాక్టర్" ఇదీ కథ అన్నట్లు అతను గుక్కతిప్పుకున్నాడు.

ముక్తాయింపుగా "రేడియో న్యూస్ రీడర్ ఉచ్ఛారణ దోషాలకి నా పర్స్‌కి శిక్ష" హృదయవిదారకంగా వాపోయాడు.

ఇంగ్లీషు మేడం రోగం తెలిసిన ధీర సానుభూతిగా అంది.

"మీ డబ్బు శని వదలగానే మీ ఆవిడ ఇంటికి వస్తారు."

డీలా పడుతున్న అతన్ని ఓదార్చి, ఆమె ఆసుపత్రి లోంచి బయటకు వచ్చింది. తన పెళ్ళి వార్త తెలుగు పంతులమ్మకి చెప్పాలని బయలుదేరింది.

తెలుగు పంతులమ్మ ఇల్లు, ఇల్లులా లేదు. పెళ్ళిపందిరిలా వుంది. వీధి గుమ్మానికి మామిడాకుల తోరణం. గడపకి పసుపు కుంకుమలు. ఇంట్లోంచి సన్నసన్నగా మంత్రాలూ, సన్నాయి మేళం వినబడుతున్నాయి.

బొట్టెట్టి తనని పిలవకుండా పంతులమ్మ చేస్తున్న శుభకార్యం ధీర బుద్ధికి అందలేదు. ఆత్రంగా ఆ ఇంట్లోకి ప్రవేశించిన ఆమె కళ్ళు అంటుకున్నాయి.

ఏకధారగా శివుడికి అభిషేకం చేస్తున్నది తెలుగు పంతులమ్మ. టేప్ రికార్డర్‌లోంచి మంత్రాలూ, సన్నాయి మేళం వినబడుతున్నాయి. వరద తాకిడికి గురైనట్లు ఇల్లంతా మడుగులు.

అప్పుడే నీళ్ళకావిడితో వచ్చాడు తెలుగు పంతులమ్మ మొగుడు, ధీరని చూడగానే కంగారుపడుతూ అన్నాడు.


"మార్నింగ్ పేపరు చూస్తూ, మా ఆవిడ యమయాతన పడుతూ, లోపలి బాధ బయటకు చెప్పుకోలేకపోయింది. నిమిషాల మీద శివుడికి అభిషేకం చేయాలని పట్టుచీరె కట్టుకుంది. గడపకి బొట్టుపెట్టి, గుమ్మానికి తోరణం కట్టింది. పంపు రావడం లేదని, ఊరి చివర దిగుడుబావిలోంచి మడిగా నీళ్ళు తెమ్మని నన్ను పురమాయించింది."

తల గోక్కునే తిప్పలు ధీర పడుతుంటే, అతను మాటలు పొడిగించాడు.

"తాళికట్టినవాడు కాకిలా కలకాలం బ్రతకాలని పూజలూ, నోములూ, వ్రతాలూ? మనదేశంలో తప్ప ఇలాంటి దురాచారం మరెక్కడా లేదు. రైలూ, బస్ ఏక్సిడెంట్స్‌లో ఎవరో చచ్చారని పేపరులో చదివి నా ప్రాణాలు

---

## శివనామ స్మరణం



శంభో శంకరా! యని పిలిచినంతనే
అభయమిచ్చెడి నీవు
భోళాశంకరుడవు..!
పార్వతీ
ప్రియవల్లభుడవు
పరమేశ్వరుడవు
గరళకంఠు
డవు నీవు రుద్రాక్ష
మాలా ధరుడవు..!!
అర్ధ నిమీలిత నేత్ర
అర్ధనారీశ్వరా
కృపాకటాక్షము చూపుమచంద్ర శేఖరా
శైవక్షేత్రాల సందర్శనం భక్తులకు
చిరస్మరణీయం
ఆది దంపతులను
ఆరాధించటం హృదయా
నందభరితం!
కైలాసంలో
పరమశివుని
ఆనంద
తాండవం..
న ట రా జ
శేఖరుని దివ్యనాట్య
హేలా విన్యాసం...!!
భక్తులను ఆశీర్వదించు
అభయంకరా..!
ముక్తిని ప్రసాదించు మాకు
పరమేశ్వరా..!! – **తంగెళ్ళ పాండురంగ శర్మ**

---



### వి.శాంతారాం అవార్డులకు ఎన్నికైన 'ఒక్కడు'

గత సంవత్సరం విడుదలై సంచలన విజయం సాధించిన 'ఒక్కడు' చిత్రం వి.శాంతారాం పేరిట ప్రతి ఏటా ఇచ్చే అవార్డులకు ఎంపికైంది.

దక్షిణ భారతదేశం నుంచి ఎంపికైన ఈ చిత్రంలో హీరోగా మహేష్‌బాబు, నాయికగా భూమిక నటించారు. దర్శకుడు గుణశేఖర్. సంగీతం మణిశర్మ, సినిమాటోగ్రాఫర్ శేఖర్ వి.జోసెఫ్ మరికొందరు ఈ అవార్డులకు నామినేట్ అయినట్లు వి.శాంతారాం అవార్డుల కమిటీ అధ్యక్షుడు రాహుల్ తెలిపారు.

తోడేస్తున్నది."

కళ్ళల్లో నీళ్ళు తిరగ్గానే అతను గబుక్కున ఆగాడు. మొలకి చుట్టిన తడి తువ్వాలుతో ముఖం తుడుచుకోబోయి తెగ మొహమాట పడ్డాడు.

అతని కష్టానికి చలించి అంది ధీర.

"మీది కేంప్‌ల ఉద్యోగం. తరచు ప్రయాణాలు చేస్తూ వుంటారు. మీ క్షేమం కోరే పంతులమ్మగారు అభిషేకం చేస్తున్నారు.

తడి తువ్వాలు వల్ల జలుబు చేస్తే, గట్టిగా చీదేస్తే పోతుంది. పైసా ఖర్చులేని అభిషేకం చేయకుండా, శతసహస్రఫలాల నోమూ, శతకోటి ఒత్తుల వ్రతమూ, పంతులమ్మగారు చేస్తుంటే, మీ జీతం పండ్లబుట్టలకీ, నూనె డబ్బాలకి సరిపోదు.

అందుకని మీకు ఇబ్బంది లేకుండా నేను వెళ్ళిపోతున్నాను. గట్టిగా చీదేసి హాయిగా తడి తువ్వాలుతో ముఖం తుడుచుకోండి."

చురుగ్గా చిరుహాసం చిలకరించి కదిలింది ధీర.

ఆమె అనాలోచితంగా సైన్స్ టీచర్ ఇంటికి చేరలేదు. తన పెళ్ళివార్త టాం.. టాం.. వేయాలని బయలుదేరింది కాబట్టి ఆ ఇంటికి చేరింది. ఆమె అదృష్టం బాగుండి సోషల్ సార్ కూడా అక్కడే వున్నాడు.

ఆ టీచర్లు ఆమె రాకని గమనించలేదు. పంచాంగం, దిన, వార, మాసపత్రికలు తిరగేస్తూ మాట్లాడుకుంటున్నారు.

"పంచాంగం ప్రకారం నా రాశిఫలం అమోఘం. బర్త్‌డే ప్రకారం దినఫలం దివ్యంగా వుంది. నామ నక్షత్రం ప్రకారం వారఫలం వెరీగుడ్. అన్నింటికీ మించి మాసఫలం చాలా గొప్పగా వుంది."

బర్త్‌డే, టైం ఆఫ్ బర్త్ నాకు కరెక్టుగా తెలియవు. బారసాల నాటి పేరుకీ, స్కూల్ రికార్డు నేమ్‌కి, వ్యవహారిక నామానికి పొత్తు కుదరడం లేదు.

అయినా ఫరవాలేదు. వాస్తు దోషం లేని మా అద్దె ఇల్లు నా పాలిట అదృష్టదేవత. పంచాంగంలో రాసిన శుభస్వప్నాలు నాకు వస్తున్నాయి. అన్నింటికీ మించి మంత్ర తాయత్తు నా దగ్గరుంది. నాకేం ఢోకాలేదు."

వాళ్ళ మాటల కోలాటం వినలేక, విసుగ్గా బిగ్గరగా గొంతు సవరించుకుంది ధీర.

యాంత్రికంగా ఆమెవంక చూశారు టీచర్లు. ఆశ్చర్యంగా ప్రశ్నలు సాగదీశారు.

"మీరా? ఎప్పుడొచ్చారు?"

"ఎప్పుడొస్తేనేం? మిమ్మల్ని ఇక్కడికి ఎవరు పంపారు?"

"డ్రిల్ మాష్టారా? డ్రాయింగ్ టీచరా?"

"ఎవరు పంపినా జాతకం తాయత్తుకోసమేగా?"

మధ్యలో కలుగజేసుకుని "జాతకమా? తాయత్తా?" కళ్ళు పెద్దవి చేసింది ధీర.

ధీర పెద్దగా ఆశ్చర్యపోలేదు. తన పెళ్ళి సంగతి తెలిసి, తనని వాళ్ళు అభినందించడానికి వచ్చారని ఆమె మిడిసిపడింది. వాళ్ళకి కాఫీ మర్యాద చేసింది.

"బాధపడకు ధీరా.. మానవ ప్రయత్నాలు నిష్ఫలాలు. ప్రారబ్ధకర్మని ఎవరూ తప్పించుకోలేరు. కష్టాలు కల్పించిన దేవుడే కన్నీళ్ళు కూడా తుడుస్తాడు" మెరుపులా ఉపన్యాసం ప్రారంభించిన తెలుగు పంతులమ్మకి అడ్డు తగిలింది ఇంగ్లీషు మేడం.

"లేడీస్‌కి మ్యారేజ్ మస్ట్ అంటారు మాంధాతలు. లేడీస్‌కి జాబ్ ఫస్ట్ నెక్స్ట్ మ్యారేజ్ అంటారు ఫెమినిస్టులు"

ధీరకి చీమకుట్టినట్లయింది.ఏదో తెలియని అనుమానంతో ఆమె పెదవి విప్పేలోగా, తన బాణీలో విజృంభించాడు సైన్స్ టీచర్.

"బల్లి తోక తెగితే కొత్త తోక పెరుగుతుంది. పీతకాలు విరిగితే, కొత్త కాలు అంకురిస్తుంది. పునరుత్పత్తి కొన్ని జంతువులకి పరిమితమైనా, విరిగిన మనసుని అతికించుకునే శక్తి మానవులందరికీ ప్రసాదించాడు దేవుడు"

తానేం తక్కువ తినలేదని "అకారణంగా గాడిద తంతే, దాన్ని తన్ని మనం చరిత్ర సృష్టించినా, వొంటికి మట్టి అంటుతుంది. ఎలా అంటే" మాటలతో మెలికలు తిరిగాడు సోషల్ సార్.

తలా తోకా లేని వాళ్ళ వాగుడు భరించలేకపోయింది ధీర. అసహనంగా అరిచింది.

"మీ పాండిత్యంతో నా ప్రాణాలు తీయకండి. డొంకతిరుగుడు మాని డైరెక్టుగా టాపిక్‌లోకి రండి"

ఆమె అదిలింపుకి అదిరారు టీచర్లు. చావువార్త చల్లగా చెప్పాలని గొంతు సవరించుకున్నారు.

"మార్నింగ్ మీరు టీ.వీ. చూడలేదా?"

సైన్స్ టీచర్ సంధించిన ప్రశ్నకి విలవిల్లాడింది ధీర.

రేడియో.. పేపరు.. టీ.వీ..

తన పెళ్ళి దండోరా సంగతి దేవుడెరుగు. అరక్షణం అక్కడుంటే తనకి పిచ్చెక్కడం ఖాయం.


వెనక్కి తిరిగి చూడకుండా ఇంటికి పరిగెత్తింది ధీర.

* * *

ఆ మర్నాడు టెన్త్ క్లాసు రిజల్ట్స్ వచ్చాయి.


ధీర పనిచేసే స్కూల్లో ఒక్కడు తప్ప అంతా పాసయ్యారు. ఆ తప్పిన కుర్రాడు ఆమెకి బాగా తెలుసు.

నాలుగు రోజుల తరువాత ఆమె ఇంటికి వచ్చారు నలుగురు టీచర్లు.



# మనసులేని వాళ్ళే మగవాళ్ళు!

ప్రియాంకాచోప్రా మగవాళ్ళంటే ఓ కొత్త నిర్వచనం చెప్పింది. 'మనసు లేని వాళ్ళే మగవాళ్ళు' అంటూ విసవిసలాడింది. ఎందుకు చెబుతోందో అర్థంగాక ముఖం వేలాడేసిన ఓ విలేఖరి నోరు తెరచి అడక్క ముందే 'మగువల మనసులను గాయపరిచేది మీ మగాళ్ళేనండీ! అందుకే మీకు మనసులేదంటాను" అని చెప్పింది. ఇంతకీ అంతగా గాయపరచిన మగాళ్ళెవరో అడుగుదామనుకున్నాడట ఆ విలేఖరి. అడిగితే ఏమంటుందోనన్న సంశయంతో క్వామైపోయాడు పాపం!



సరిగ్గా అదే టైంలో ధీరగారిని ఎమ్.డి. గారు రమ్మంటున్నారంటూ వచ్చాడు స్కూల్ ప్యూన్.

ఊపిరి బిగపట్టి నోరు తెరవలేకపోయారు టీచర్లు.

అప్పటికే తిక్కతిక్కగా వున్న ధీర, తలెగరేసి ప్యూన్ వెంట కదిలింది.

* * *

"సంతకం చేయండి"

రిజిస్టర్ ధీరకి ఇచ్చాడు ఎమ్.డి. కమ్ హెడ్‌మాస్టర్ ఆఫ్ ది స్కూల్.

తనకి ప్రత్యేకంగా వేసవి సెలవుల జీతం ఇస్తున్నాడంటే, దీంట్లో ఏదో తిరకాసు వుందని శంకిస్తూ సంతకం చేసింది ధీర.

ఎమ్.డి. డబ్బివ్వలేదు సరికదా గొంతు పెంచాడు.

"గత ఆరేళ్ళుగా ఈ స్కూల్లో టెన్త్ తప్పినవాడు లేదు. సెంట్‌పర్సంట్ పాస్ సిన్స్ సిక్స్ ఇయర్స్. ఈ యేడు సోము ఒక్కడే తప్పాడు. నువ్వు టీచ్ చేసిన మాత్స్‌లో తప్ప మిగతా సబ్జక్టుల్లో వాడికి పాస్ మార్కులు వచ్చాయి. నీవల్ల నాతల కొట్టేసినట్లయింది" చిరచిరలాడాడు.

సోము ప్రస్తావనకి ధీర మనసు తేలికపడింది. అంతవరకు టీచర్ల వాగుడుకి ఆమె పెంచుకున్న పెళ్ళి బెంగ ఎగిరిపోయింది. మాటల కోసం తడుముకోలేదు. అనాయాసంగా అంది.

"సోము అసలు చదవడు. కాపీలు బాగా కొడతాడు. మాత్స్‌లో తప్పమిగతా సబ్జెక్టుల్లో కొన్ని డైరెక్టు క్వశ్చన్స్ వుంటాయి. అందుకే వాడు ఈజీగా గైడ్లు చూసి రాసి పాసు మార్కులు తెచ్చుకున్నాడు. లెక్కల్లో కాపీలు బయట నుంచి రావాలి. ఆ అవకాశం లేక వాడు తప్పాడు"

అతి సులువుగా ఆమె చేతులు దులిపేసరికి ఎమ్.డి. కళ్ళు మండాయి.

"వాడు చదవడని ముందుగా నాకెందుకు చెప్పలేదు."

వార్నింగ్ ఇచ్చి వేసవి సెలవుల జీతానికి ఎగనామం పెట్టే ఎత్తులో ఎమ్.డి. వున్నాడని అపోహపడింది ధీర.

"సారీ సార్.. ఇదే నా ఫస్టియర్ సర్వీసు. ఫ్యూచర్‌లో సోములాంటి వాడిని మీ దృష్టికి తప్పక తీసుకువస్తాను."

ఆమె వాగ్దానానికి ఎమ్.డి. పళ్ళు నూరాడు. ఆ సంవత్సరం కూడా అంతా పాసవుతారని అతను కలలుగన్నాడు. సెంట్ పర్సెంట్ పాస్ సిన్స్ సెవెనియర్స్ అని యాడ్స్ ఇచ్చి డొనేషన్, ట్యూషన్ రేట్లు పెంచాలనుకున్నాడు. టెలిఫిల్మ్స్, పేపరు యాడ్స్‌కి భారీగా అడ్వాన్సులు ఇచ్చాడు. ఆ డబ్బు తిరిగి రాదని కుతకుతలాడుతున్నాడు.

"పబ్లిసిటీ లేకుండా ఈ పోటీ ప్రపంచంలో వ్యాపారం చేయడం చాలా కష్టం. నీ వల్ల మన స్కూల్ డిమాండ్ దారుణంగా పడిపోయింది" కరకరలాడాడు ఎమ్.డి.

"మిగతా బిజినెస్‌లలాగా యాడ్స్ లేకుండా విద్యావ్యాపారం చేయడం చాలా కష్టమని నేనిప్పుడే తెలుసుకున్నాను సార్.. మీకు వచ్చిన నష్టానికి నేను చాలా బాధపడుతున్నాను సార్.. భవిష్యత్‌లో ఇలాంటి తప్పు చేయకుండా జాగ్రత్త పడతాను సార్.. సారీ.. సార్" మాటలు నాన్చింది.

కట్టె కొట్టె తెచ్చె అన్నట్లు ఆమె ప్రాధేయపడుతుంటే, అగ్గిలో గుగ్గిలం వేసినట్లు అతను భగ్గుమన్నాడు.

"అధికప్రసంగం చేయకు. సెంట్ పర్సెంట్ పాస్ వస్తేనే స్కూల్ డిమాండ్ పెరుగుతుంది. ఇన్‌కం పెరుగుతుంది. టీచర్ల ఉద్యోగాలకి భద్రత ఏర్పడుతుంది.

టెన్త్ క్లాసు రిజల్ట్స్ వస్తున్నాయని రేడియో, పేపరు, టీ.వీ. హెచ్చరించగానే, స్టూడెంట్స్‌కన్నా టీచర్లే ఎక్కువ భయపడాలి.

స్కూల్‌కి సెంట్‌పర్సెంట్ పాస్ రావాలని, తమ ఉద్యోగాలు నిలవాలని టీచర్లు బి.పీ. పెంచుకోవాలి. వైద్యం చేయించుకోవాలి.

శివుడి ఆజ్ఞ లేకుండా కంప్యూటర్ కూడా కదలదని, ఆ దేవుడికి అభిషేకాలు చేయించాలి. జాతకాలు చూసుకుని తాయత్తులు కట్టించుకోవాలి. బాధ్యతారహితంగా ప్రవర్తించే నీలాంటి వారికి ఈ స్కూల్లో స్థానం లేదు. నిన్ను ఉద్యోగంలోంచి తొలగిస్తున్నాను."

ఎమ్.డి. కోపానికి బలిపశువులా మారిన ధీర కళ్ళల్లో తడి. సంజాయిషీ ఇవ్వడానికి సవాలక్ష అవకాశాలుండే ఉద్యోగం ఆమె చేయడం లేదు. ఉద్యోగం హూష్‌కాకి కాగానే ఆమె పెళ్ళి కొండెక్కింది.

ఆమెని పెళ్ళాడడానికి మొరాయించాడు పెళ్ళికొడుకు. పిల్ల నచ్చికపోయినా, కట్నం బాగా ముట్టకపోయినా, మునిసిపల్ పంతులమ్మని అతను పెళ్ళిచేసుకున్నాడు. ఎందుకంటే ఆమె జీతానికీ, ఉద్యోగానికీ భద్రత వుందని.

మళ్ళీ మొదటికి వచ్చింది ధీర.

ఉద్యోగ ప్రయత్నాలు..

పెళ్ళిచూపులు..

*